మొక్కలు నాటి సంరక్షించాలి

పెద్దచింతకుంట సమీపంలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, నవంబర్ 26 : మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ సమీపంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మంగళవారం ప్రారంభించారు. పెద్దచింత కుంట గ్రామానికి చెందిన గుండె వీరయ్య అనే రైతు తన వ్యవసాయ పొలంలో ఎకరా భూమిలో జామ తోట పెట్టడానికి ముందుకు వచ్చాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రైతు వీరయ్య, అధికారులతో కలిసి జామ మొక్కను నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయూమొద్దీన్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ శివ కుమార్, ఎంపీడీవో మధులత, ఏపీవో అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను ప్రారంభించిన ఏఎంసీ చైర్‌పర్సన్

అల్లాదుర్గం,నవంబర్ 26 : మండలంలోని సీతానగర్,రాంపూర్ గ్రామాల్లో మంగళ వారం వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మీశేషారెడ్డి నర్సరీలను ప్రారంభించారు. అనంతరం పనికి ఆహార పథకం కింద పనులను, అల్లాదుర్గంలో పశువుల పాకను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనికి ఆహార పథకం ద్వారా చెపట్టే పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్, ప్రత్యేక అధికారి శంకర్, ఏపీవో సుధాకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

చిలిపిచెడ్, నవంబర్ 26 : నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎంతో కృషి చేస్తుందని మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం చండూర్ గ్రామానికి చెందిన మొగలమ్మకు రూ.26 వేలు, సత్తయ్యకు 8వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారు అందజేశారు. చిట్కుల్ గ్రామానికి చెందిన సత్యంకు రూ. 12 వేల చెక్కును మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ అందజేశారు.



చండూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ధర్నా

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

నర్సాపూర్, నవంబర్ 26 : నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో మహిపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకుడు సురేశ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నందం, సంతోష పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేకి కేంద్ర ప్రభుత్వం

వెల్దుర్తి, నవంబర్ 26. మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, కార్మికులను మోసం చేస్తుందని సీపీఎం మండల కార్యదర్శి గౌరీ మండిపడ్డారు. కేంద్రం కార్మికుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం వెల్దుర్తి తహసీల్ ఎదుట నిరసన వ్యక్తం చేసి, తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకుంటే కార్మికుల పక్షాన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

వెల్దుర్తి తహసీల్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి గౌరి

ట్రిపుల్ ఆర్ భూముల రీసర్వే..

శివ్వంపేట, నవంబర్ 26 : ట్రిపుల్‌ఆర్ భూములు కోల్పోతున్న అసలైన రైతులను గుర్తించేందుకు రెవెన్యూ సిబ్బంది మంగళవారం సర్వే చేశారు. మండలంలోని లింగోజిగూడలో భూములను సర్వే చేశారు. పలువురు రైతుల భూముల నమోదులో వ్యత్యాసం ఉండడంతో అసలైన రైతులకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది భూముల సర్వే ముమ్మరంగా చేపట్టారు. మార్కెట్ ధరకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని అధికారులను రైతులు కోరారు. ఆర్ఐ కిషన్, సర్వే అధికారులు ఉన్నారు.

లింగోజిగూడలో సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

చిన్నశంకరంపేట, నవంబర్ 26 : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య సూచించారు. జిల్లా పాలనాధికారి ఆదేశానుసారం మంగళవారం చిన్నశంకరంపేటలోని ఎస్సీ,ఎస్టీ ఆదర్శ, కేజీబీవీ వసతి, పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందించే బియ్యం, కూరగాయలు నిల్వ చేసే గదిని పరిశీలించి, వంట చేసే సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, వార్డెన్ దర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య

వసతి గృహాలను సందర్శించిన జడ్పీ సీఈవో

తూప్రాన్, నవంబర్ 26 : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లి శివారులోని టీజీడబ్ల్యూఆర్ఎస్ బాలికల వసతి గృహాన్ని, అల్లాపూర్ పరిధిలోని టీఎస్ బాలుర వసతి గృహాలను మండల ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈవో ఎల్లయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంపీడీవో శేషాద్రి, ఎంఈవో పర్వతీ సత్యనారాయణ ఉన్నారు.

వసతి గృహాన్ని సందర్శిస్తున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

బాల్యం నుంచే రాజ్యాంగ పాఠాలు బోధించాలి

మెదక్ : కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

- కలెక్టర్ రాహుల్‌రాజ్
- కలెక్టరేట్‌లో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం

మెదక్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : ప్రజాస్వామ్య దినోత్సవం, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ హాలులో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేశ్, సంబంధిత కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగ రచనలో అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. నేడు భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75 ఏండ్లు పూర్తి చేసుకోవడం మనకు ఎంతో గర్వ కారణమని తెలిపారు. అనంతరం అధికారులు సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత

మెదక్ అర్బన్, నవంబర్ 26 : రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ

పకడ్బందీగా డాటా ఎంట్రీ చేయాలి

కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్‌రూరల్, నవంబర్ 26 : మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. ఆపరేటర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే డాటా ఎంట్రీని పకడ్బందీగా చేయాలని ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఎంపీడీవో రఘు, పంచాయతీ కార్యదర్శి రమేశ్, తదితరులు ఉన్నారు.

మెదక్‌ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీని పరిశీస్తున్న కలెక్టర్

తప్పులు లేకుండా అన్‌లైన్ ఎంట్రీ చేయాలి

మెదక్‌రూరల్, నవంబర్ 26 : డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పులు లేకుండా అన్‌లైన్ ఎంట్రీ చేయాలని ఎంపీడీవో రఘు అన్నారు. మంగళవారం మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే ఎంట్రీ తప్పులు లేకుండా చేయాలని సూచించారు. సమగ్ర కుటుంబసర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు నగేశ్, ప్రవీణ్, రమేశ్,దిగంబర్‌రెడ్డి, సిబ్బంది సాయికుమార్ న్నారు.

మిల్లర్లు అలసత్వం వహిస్తే సహించం..

కొల్చారం, నవంబర్ 26 : ధాన్యం తరలింపులో మిల్లర్లు అలసత్వం వహిస్తే సహించబోమని కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని పోతంశెట్టి పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం, కొల్చారంలోని సత్యసాయి అగ్రో రైస్ మిల్లును సందర్శించారు. రైతులకు సత్వరమే అకౌంట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. తహసీల్దార్ గఫర్ మియా, ఆర్ఐ ప్రభాకర్, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకురాలు బాలమణి

రామాయంపేట, నవంబర్ 26 : నాలుగు నెలలుగా జీతాలివ్వకుండా సఫాయి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని వెంటనే గ్రామ పంచాయతీల్లో పనులు చేస్తున్న సఫాయి కార్మికులకు వెంటనే జీతాలివ్వాలని సీఐటీయూ నాయకురాలు బాలమణి డిమాండ్ చేశారు. మంగళవారం రామాయంపేట మండల కేంద్రంలో సఫాయి కార్మికులతో కలిసి సీఐటీయూ అధ్వర్యంలో ఎంపీడీవో షాజుల్లుద్దీన్‌కు వినతిప త్రం అందజేసి మాట్లాడారు. అక్కడి నుంచి తహసీల్‌కు వెళ్లి అశవర్కర్లను హెల్త్ సూపర్‌వైజర్లు సబ్‌సెంటర్లలో ఉద్యోగాలు చేయాలంటూ వారిని మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ తహసీల్దార్ రజనీకుమారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం బాలమణి మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకుంటే పనులను ఎక్కడి కక్కడ నిలిపేస్తామని డిమాండ్ చేశారు. ఆశవర్కర్లు, సపాయి కార్మికులు పాల్గొన్నారు.

యాసంగిలో అంతర పంటలు వేసుకోవాలి

రైతులకు శాస్త్రవేత్తల సూచనలు

రైతువేదికలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

రామాయంపేట, నవంబర్ 26 : యాసంగిలో రైతులు ఆరుతడి పంటలనే వేసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాస్త్ర వేత్తలు రైతులకు పలు సూచనలు సలహాలిచ్చారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులు యాసంగి సీజన్‌లో అంతర పంటలనే విత్తుకోవాలన్నారు. ప్రభుత్వం విత్తనాలను కూడా రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయశాఖ కార్యాలయాల్లో జిల్లాలకు సరిపడా విత్తనాలను సిద్ధంగా ఉంచిందన్నారు. ఒక ఎకరం వరిపంట పండించే నీటిలో రెండు ఎకరాల ఆరుతడి పంటలను పండించుకోవచ్చని తెలిపారు. అనంతరం రామాయంపేట మండల వ్యాప్తంగా 14,600 ఎకరాలు పంటలు సాగయ్యే అవకాశం ఉందని డివిజన్ వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి రాజ్‌నారాయణ అన్నారు. రైతులు తమ ఆరుతడి పంటలకు విత్తనాలను నేరుగా విత్తన దుకాణాల్లో తీసుకోవచ్చని తెలిపారు.

అట్టహాసంగా రాష్ట్రస్థాయి పుట్ బాల్ పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 26 : పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా అధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ (అండర్-14 బాల బాలికలు) చాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం మెదక్‌లోని పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ప్రారంభించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి సుమారు వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు. చదువుతో పాటు క్రీడలతో ఉత్తమ భవిష్యత్ పొందవచ్చని, క్రమశిక్షణ, నిరంతర సాధనతో అపజయాలను సైతంగా విజయాలుగా సొంతం చేసుకోవచ్చని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. క్రీడోత్సవాల పరిశీలకులు హమీద్‌ఖాన్, వ్యాయమ ఉపాధ్యాయులు నాగరాజు, మాధవరెడ్డి, దేవేందర్‌రెడ్డి, మధుసూదన్, మధు,సత్యారావు, శ్రీనివాస్‌రావు, శ్యామ్, హరీశ్, శిల్ప, సుజాత, శ్వేత, ఉమ్మడి జిల్లా కోచ్‌లు, మేనేజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శుభ్రమైన భోజనం అందించాలి

చిలిపిచెడ్, నవంబర్ 26 : మండలంలో అన్ని పాఠశాలలో విద్యార్థులకు శుభ్రమైన భోజనం అందించాలని మండల ఎంఈవో విఠల్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన చిలిపిచెడ్ ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసే స్థలం వద్ద పరిశుభ్రత తప్పకుండా పాటించాలని సూచించారు.ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు వంటలను పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

వైద్యశిబిరం విజయవంతం

రామాయంపేట, నవంబర్ 26 : ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట దుర్గమాత దేవాలయం వద్ద స్థానిక మాజీ వార్డు సభ్యురాలు బసన్నపల్లి జ్యోతి మల్లేశం కూతురు సాత్విక పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని దుర్గమ్మ బస్తీ దుర్గమ్మ ఆలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం తహసీల్దార్ ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీటీసీ పోచమ్మల ఐలయ్య, దేవుని రాజు తదితరులు ఉన్నారు.

మాత్రలు అందజేస్తున్న తహసీల్దార్, వైద్యులు

భారత రాజ్యాంగంతోనే స్వేచ్ఛా హక్కులు

రామాయంపేటలో లెక్చర్లను సన్మానిస్తున్న లెక్చరర్లు, విద్యార్థులు

రామాయంపేట, నవంబర్ 26 : సమాజంలో ప్రతి మానవుడికి భారత రాజ్యాంగంతోనే స్వేచ్ఛ, హక్కులు, స్వాతంత్ర్యం వచ్చిందని రామాయంపేట మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యాధికారి అయిత శ్రీనివాస్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి అధ్యాపకుడు శ్రీశైలం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు వేర్వేరుగా మాట్లాడారు. భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి వల్లే నేడు భారత దేశం ముందు స్థానంలో ఉందని అన్నారు. మన దేశానికి 26 నవంబర్ 1949వ సంవత్సరంలోనే రాజ్యాంగం ఏర్పడిందన్నారు. కోనాపూర్‌లోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, రామాయంపేట ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు బాలాగౌడ్, బాలప్రకాశ్ పాల్గొన్నారు.

పేస్కేల్ అమలు చేయాలని ఉద్యోగుల నిరసన

టేక్మాల్, నవంబర్ 26 : సమగ్ర శిక్షా విద్యా వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి, పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీటీఎస్ఎస్‌యూఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర కమిటీ అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిందని, అందులో భాగంగానే ఈ నిరసనను తెలిపామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, స్వామి, శివరాజ్, ధర్మ్య తదితరులు ఉన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

గురుకుల విద్యార్థి మృతిపై విచారణ జరిపించాలి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 26: కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని మృతి చెందిన గిరిజన విద్యార్థి శైలజ మృతిపై న్యాయ విచారణ జరిపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు లకావత్ వెంకటేశ్‌నాయక్ మంగళవారం డిమాండ్ చేశారు. శైలజ మృతికి సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. శైలజ మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిరిజన, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఉద్దేశంతో సర్కారు పనిచేస్తుందని, దీనికి ఆశ్రమ, గురుకుల పాఠశాల విద్యార్థుల మరణాలే నిదర్శనమని మండిపడ్డారు.

ధాన్యం కొనుగోలు తీరు పరిశీలన

బెజ్జంకి, నవంబర్ 26: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం చేపట్టిన సన్న ధాన్యం కొనుగోలు తీరును డీఆర్డీవో జయదేవ్ ఆర్య ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట ఏపీఎం నర్సయ్య, ఏవో సంతోష్, ఏఈవో రేణుక, సీసీ సారయ్య ఉన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన

మెదక్‌రూరల్ నవంబర్ 26 : విద్యతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై మురళి అన్నారు. మెదక్‌మండల పరిధిలో రాజ్‌పల్లి ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణ, వ్యక్తిత్వ వికాసం సైన్స్ మూఢనమ్మకాల నిర్మూలన అంశంపై అవగాహన నిర్వహించారు. సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేశ్, హెచ్ ఎం. శ్రీనివాస్ ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్నఎస్సై

రెడ్డిపల్లి పాఠశాలలో తాగునీటి కటకట

- నెల రోజుల నుంచి నీళ్లు లేక ఇబ్బందులు
- పట్టించుకొని అధికారులు

చేగుంట, నవంబర్26 : చేగుంట మండల రెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తాగు నీరు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు గతంలో మిషన్‌భగీరథ ద్వారా సంపులోకి నీళ్లు వచ్చేవి. గత నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాక పోవడంతో పాఠశాల విద్యార్థులకు, వంట కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రెడ్డిపల్లి, బీంరావ్‌పల్లి, చిట్టొజిపల్లి, రుక్మాపూర్, వల్లూ ర్, రెడ్డిపల్లి కాలనీ నుంచి సుమారు 250 నుంచి 300 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుకుంటున్నారు. బాలికలు మరుగుదొడ్లకు వెళ్లేందకు నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కూడా వంట చేసేందకు నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పడుతున్న బాధను చూసి స్థానిక మాజీ ఉప సర్పంచ్ బోండ్ల నర్సింహులు మిషన్ భగీరథ నీటి పైపులైను కోసం కాల్వను తవ్వించినా, గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని,ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు కనెక్షన్ ఇప్పించడంలో నిర్లక్ష్యం చేస్తూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్థానిక నాయకులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే మిష న్ భగీరథ పైపులైన్ల కనెక్షన్ ఇప్పించి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రు లు కోరుతున్నారు.

మంగళ వారం పాఠశాలలో తాగు నీరు లేక మసీద్ నుంచి పైపుల ద్వారా నీరు తెచ్చుకుంటున్న వంట కార్మికులు

మాజీ ఎంపీపీ కర్నె పాండును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

పరామర్శ..

చేగుంట, నవంబర్ 26 : బాధిత కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. చేగుంట మాజీ ఎంపీపీ కర్నె పాండు తండ్రి లచ్చయ్య చేగుంట మండల పరిధిలోని మక్కరాజిపేటలో మృతి చెందగా, వీరితో పాటు గ్రామానికి చెందిన సాయమ్మగారి రవీందర్‌రెడ్డి, చాకలి అంజయ్య, బెస్తా పోచవ్వ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమండ్ల నారాయణరెడ్డి, రణం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

బస్టాండ్ స్థల పరిశీలన

నిజాంపేట, నవంబర్ 26 : నిజాంపేటలో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ మంగళవారం పరిశీలించారు. . ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్టాండ్ కోసం కేటాయించిన స్థలం చుట్టూ హద్దులను ఏర్పాటు చేశామని, నిర్మాణం టెండర్ ప్రక్రియలో ఉందన్నారు. ఆర్టీసీ ఏఈ అమర్‌సింగ్, రాక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ అనిరుధ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ పెట్టిన దుండగులు

నిజాంపేట, నవంబర్ 26 : ట్రాక్టర్‌కు గుర్తు తెలియని దుండగులు కరెంట్ షాక్ పెట్టిన సంఘటన మండలంలోని రజాక్‌పల్లిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బక్కొల్ల కొండల్ తన వ్యవసాయ పొలంలో రోజు మాదిరిగా ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు చేసి రాత్రి అక్కడే నిలిపాడు. మరుసటి రోజు ఉదయం కొండల్ వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాక్టర్ దగ్గరకు వెళ్లగా అప్పటికే గుర్తు తెలియని దుండగులు బోరుబావి మోటర్ నుంచి కరెంట్ వైర్‌ను ట్రాక్టర్‌కు బిగించి కరెంట్‌ను సరఫరా చేయించారు. తమను చంపేందుకే గుర్తు తెలియని దుండగులు ఈ పని చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత దంపతులు కొండల్ నాగలక్ష్మి మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు.

486 మంది నూతన ఓటర్లు

వెల్దుర్తి, నవంబర్ 26 : ఉమ్మడి వెల్దుర్తి మండల పరిధిలో 486 మంది నూతన ఓటర్లు నమోదయ్యారని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఓటర్ల జాబితా, వార్డుల విభజనపై మండల పార్టీ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో మొత్తం 33233 మంది ఓటర్లు ఉండగా, నూతనంగా 486 మంది ఓటరుగా నమోదు చేసుకొని మొత్తం 33719 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఏవేనినా అభ్యంతరాలు ఉంటే తమకు తెలిపితే వాటిని సరిచేస్తామన్నారు.

దివ్యాంగులకు ఆరువేల పింఛన్ ఇవ్వాలి

చేగుంట, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంతర్‌రెడ్డి దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు ఆరు వేల పింఛన్ ఇవ్వాలని జాతీయ వేదిక చేగుంట మండల దివ్యాంగుల ఫోరం అధ్యక్షుడు కట్టే చంద్రం పేర్కొన్నారు. చేగుంట మండల పరిధిలోని కర్నాల్‌పల్లి పంచాయతీ కార్యదర్శి పుష్పల తకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. కర్నాల్‌పల్లి గ్రామ కమిటీ సభ్యులు బండ కిష్టయ్య తదితరులు ఉన్నారు.

దుర్గామాత ఆలయానికి రూ. 9.60 లక్షల టెండర్ల ఆదాయం

పాపన్నపేట, నవం